# ఆమె 'మహిళా భగీరథ'



ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాతిక సుగమం 'మహాకుంభమేళా దీన్ని 144 సంవత్సరాలకు ఓ సారి నిర్వహిస్తారు. ఎంతో పుణ్యం చేస్తే తప్ప అక్కడికి వెళ్లి స్నానమాచరించే అవకాశం దక్కదు. అని విన్నప్పుడు గౌరీ నాయకకీ అక్కడికి వెళ్లాలనిపించింది. కానీ తన ఆర్థిక స్థోమతే అందుకు సహకరించలేదు. నిరాశపడిన ఆమె ఆ గంగనే నేలమీదకి తెచ్చారు.

.సమస్య వచ్చినప్పుడు సాయంకోసం ఎదురు చూడటం గౌరీ తత్వం కాదు. దానికి ఎలా పరిష్కారం చూపాలి అనే ఆలోచిస్తారామె. ఉన్న కొద్దిపాటి పొలమే జీవనాధారం. దానిలో వేసిన మొక్కలు నీళ్లు లేక ఎండిపోతున్నాయి. మనుషుల్ని పెట్టించుకుని బావి తవ్వించుకునే స్థోమతేమో ఆమెకు లేదు. ఈమెదే కాదు తోటి పొలాల వాళ్లదీ అదే పరిస్థితి. ఏమీ చేయలేక అందరూ చేతులెత్తేశారు. కానీ గౌరీ అలాకాదు. పార, పలుగు పట్టుకుని బావి తవ్వడం మొదలు పెట్టారు. అందరూ పిచ్చి పని అనుకున్నారు. ఆమె మాత్రం భూమి లోతుల్లోంచి నీటిని పైకి తీసుకొచ్చారు. ఒకప్పుడు చులకన చేసినవారే..' మహిళా భగీరథ' అంటూ పొగిడారు. ఆమె మాత్రం పచ్చని పంట పొలాలు ఎండిపోవడం చూడలేకపోయానన్నారు. ఈమెది కర్ణాటకలోని శిరసి. కొవిడ్‌లో అందరూ నీటిని ఇవ్వడానికీ సందేహిస్తోంటే.. తన వాళ్లకోసం ఒక బావి తవ్వారు. కొడుకు సాయాన్నీ కోరలేదామె. చదువుకోలేదుకానీ, రాబోయే తరాల భవిష్యత్తు బాగుండాలంటే చదువు తప్పనిసరని ఆమెకు తెలుసు. అలాంటి చిన్నారులు దాహార్తితో ఇబ్బందిపడుతున్నారని వాళ్లకోసం ఇంకో నుయ్యి తవ్వారు. ఇప్పుడు ' మహాకుంభమేళ పేరుతో 40 అడుగుల్లో మరో బావిని సృష్టించారు. ఇవన్నీ ఒంటరిగానే సాధించారు. వీటికోసం గంటలకొద్దీ శ్రమించేవారు ఈ క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా ఆమె పట్టుదల ముందు అవన్నీ తలవొంచక తప్పలేదు. ఇంతకీ ఆమె వయసెంతో తెలుసా? 58 ఏళ్లు. నీటి కష్టాలు పడేవారికే తెలుసు. ఆ బాధలు వేరే వాళ్లకి వద్దనే నా ప్రయత్నం. కాళ్లకింద నీటి చెమ్మ తగినప్పుడు కలిగే ఆనందం ముందు నేను పడ్డ శ్రమ తక్కువే అనిపిస్తుంది. అని నవ్వేస్తారు గౌరీ. ఒంట్లో సత్తువ ఉన్నంతవరకూ ఇది కొనసాగిస్తాననే ఆమెకి హాట్సాఫ్ చెప్పాల్సిందే కదూ! □

# పసి పిల్లలకు అమృతాన్ని అందిస్తూ..

చనుబాలు శిశువులకు అమృతంతో సమానం. అయితే తల్లుల్లో పాల ఉత్పత్తి లేకపోవడం, వివిధ రకాల అనారోగ్యాల కారణంగా తల్లి బిడ్డకు పాలివ్వకపోవడం.. వంటి పలు కారణాల వల్ల కొందరు పసి పిల్లలు ఈ అమృతానికి నోచుకోలేకపోతున్నారు. ఫలితంగా శిశు మరణాల రేటు పెరుగుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఈ సమస్యకు చరమగీతం పాడాలని నాలుగేళ్ల క్రితం కంకణం కట్టుకుంది తమిళనాడుకు చెందిన విచిత్ర సెంథిల్ కుమార్. బిడ్డలకు తల్లైన ఆమె.. చనుబాలకు దూరమైన ఇద్దరు చిన్నారుల వెతలను దగ్గర్నుంచి చూసింది. మరే చిన్నారికి ఈ కష్టం రాకుండా చేయాలనుకున్న ఆమె.. స్థానికంగా ఓ 'తల్లిపాల బ్యాంకు'ను ఏర్పాటుచేసింది. ఈ వేదికగా ఎంతోమంది తల్లులు దానమిచ్చే తల్లిపాలతో వేలాది మంది శిశువుల కడుపు నింపుతోందామె. అసలు విచిత్రానికి ఈ ఆలోచన ఎలా వచ్చింది? తెలుసుకుందాం ...

విచిత్రది తమిళనాడులోని తిరుప్పూర్ పట్టణం కోయంబత్తూరులోని పీలమేడులో పుట్టిపెరిగిన ఆమెకు చిన్నతనం నుంచి సమాజ సేవ చేయాలన్న మక్కువ ఎక్కువ. ఇందుకు ఆమె తండ్రి మారుతాచలమే స్ఫూర్తి అంటోందామె. మా నాన్నది వెన్నలాంటి మనసు. స్థానికంగా ఉండే వారి పిల్లల చదువుకయ్యే ఖర్చును ఆయనే భరించేవారు. వారిలో కొందరు ఉన్నత చదువులు చదివి.. పెద్ద పెద్ద ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఇలా నాన్న చేసే పనులు చూస్తూ పెరిగిన నాక్కూడా సమాజ సేవ చేయాలనే ఆసక్తి కలిగింది. ఈ కళాశాలలో చదువుకొనేటప్పుడే నిధులు సమకూర్చి పేద చిన్నారులకు ట్యూషన్లు చెప్పించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం.. వృద్ధులకు కంటి ఆపరేషన్లు చేయడం.. ఇలా దాదాపు వెయ్యి మందికి పైగా కంటి శస్త్ర చికిత్సలు చేయించడం. అంటూ తన సేవా గుణం గురించి వివరిస్తున్నారు. చదువు పూర్తై పెళ్లయ్యాక కూడా తన భర్త సెంథిల్ కుమార్ ప్రోత్సాహంతో తన సేవా కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నారు విచిత్ర ప్రస్తుతం ఇద్దరు బిడ్డల తల్లిగా ఓవైపు అమ్మతనాన్ని అస్వాదిస్తూనే.. మరోవైపు తన చుట్టూ ఉన్న వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారామె. ఈ క్రమంలోనే 2021లో తిరుప్పూర్లోని తిరుప్పూర్ మెడికల్ కళాశాల ఆస్పత్రిలో ఓ తల్లిపాల బ్యాంకును ఏర్పాటుచేశారు విచిత్ర అయితే ఈ మంచి పనికి శ్రీకారం చుట్టాలన్న ఆలోచన వచ్చింది మాత్రం తన స్నేహితురాలి ద్వారానే అంటున్నారామె 2021లో నేను నెలల వయసున్న చిన్నారికి తల్లిని. ఆ సమయంలో నా స్నేహితురాలొకరు ఫోన్ చేసి ఓ చిన్నారికి చనుబాలు కావాలి.. ఇస్తావా? అనడిగింది. దాంతో నేను ఆశ్చర్యపోయా. ఎందుకంటే చనుబాలు దానం చేయచ్చన్న విషయంపై నాకు అప్పటివరకు అవగాహన లేదు. తల్లిపాలకు నోచుకోలేని ఎందరో చిన్నారులకు ఇది పోషకాహారం మాత్రమే కాదు.. ప్రాణాధారం కూడా అని తెలుసుకున్న నేను కాదనలేకపోయా. ఈ సంఘటనే 'తల్లిపాల బ్యాంకు'కు శ్రీకారం చుట్టాలన్న ఆలోచనకు బీజం వేసింది. అయితే ఇది నా ఒక్కదాని వల్ల అయ్యే పని కాదు.. అందుకే ఇక్కడి కొందరు తల్లుల్ని సంప్రదించి, తల్లిపాలపై వారికి అవగాహన కల్పించాను. దాంతో వాళ్లూ తల్లిపాలు దానం చేయడానికి ముందుకొచ్చారు. ఇలా దాతల సంఖ్య క్రమంగా పెరిగింది. ఆపై తిరుప్పూర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రి యాజమాన్యాన్ని కలిసి నా ఆలోచనను వివరించాను. ఫలితంగా తమ కాలేజీ అవరణలో తల్లిపాల బ్యాంకు ఏర్పాటుచేసుకోవడానికి వారు అంగీకరించారు. అలా 2021 నుంచి వివిధ కారణాలతో తల్లిపాలకు నోచుకోలేక పోతున్న ఎంతోమంది చిన్నారులకు చను బాలు అందిస్తున్నాం.. అంటున్నారు విచిత్ర .






**ఆ అపోహాలు తొలగాలి... ..**

చనుబాలు దానం చేయడమనేది మంచి పనే అయినా.. కొన్ని అపోహాలు చాలా మంది తల్లుల ఈ ప్రయత్నానికి సంకెళ్లు వేస్తున్నాయి. అందుకే ఈ అపోహాలు తొలగినప్పుడే సమాజంలో మార్పు వస్తుందని విచిత్రం. 'మా తల్లిపాల బ్యాంకు ద్వారా ఈ నాలుగేళ్లలో సుమారు 4 వేల లీటర్ల దాకా చనుబాలనూ అవసరం ఉన్న చిన్నారులకు అందించగలిగాం. నవజాత శిశువులకే కాదు.. పురిట్లోనే నిరక్ష్యానికి గురైన చిన్నారులు, వివిధ కారణాల వల్ల తల్లి పాలివ్వలేని స్థితిలో ఉన్న వారి పిల్లలకు ఈ పాలు అమృతతుల్యమవుతున్నాయి. ఇక ఒక మహిళైతే తొమ్మిది నెలల్లోనే సుమారు 117 లీటర్ల చనుబాలు దానం చేసింది. ఇదిలా ఉంటే కొంతమంది మహిళలు కొందరు అపోహల కారణంగా తల్లిపాలు దానిమివ్వడానికి ముందుకు రావట్లేదు. ఇలాంటి ఆపోహాలు దూరం చేయాలన్నా ముఖ్యోద్దేశంతోనే నిపుణుల సహాయంతో పలు అవగాహన కార్యక్రమాలూ అలా చేస్తాం.. ఆయా మహిళల కుటుంబాలను సంప్రదించి.. చనుబాలు దానమివ్వడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తున్నాం.. ఈ ప్రయత్నమే ఇలాంటి అపోహాల్ని క్రమంగా దూరం చేస్తుంది..అంటారీ సూపర్ మామ్.

**ఫుట్‌బాల్ ప్లేయర్ !...** ఇలా తనదైన సేవతో ఇటు తిరుపూర్ ప్రజల నుంచి, అటు అక్కడి కమ్యూనిటీ పెద్దల నుంచి ప్రశంస లందుకుంటోన్న విచిత్రం. గతంలో ఫుట్‌బాల్ ప్లేయర్ కూడా! కాలేజీ, యూనివర్సిటీల్లో చదువుకునేలా... అక్కడి ఫుట్‌బాల్ జట్లకు కెప్టెన్‌గా వ్యవహరించిన ఆమె.. 1983లో కోయంబత్తూర్ జిల్లా మహిళా ఫుట్‌బాల్ జట్టుకు ప్రాతినిథ్యం వహించారు. ఏదైనా అభ్యర్థన ఆటలు నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి.. మానసిక ఒత్తిళ్లను దూరం చేసి ఆనందాన్ని పంచాయి. అయితే సమాజ సేవ మాత్రం ఇంతకు మించిన సంతృప్తిని నాకు అంది స్తోంది. ఈ విధంగా మా నాన్న, నా భర్త నన్నెంతో ప్రోత్సహి స్తున్నారు. ప్రతి మహిళకూ ఇంటి నుంచి ఇలాంటి ప్రోత్సాహం అందాలి. అప్పుడే తను అను కున్నది సాధించగలుగుతుంది. ఇక మహిళలంతా కలిసి కట్టుగా చేతులు కలిపితే.. ఓ మంచి పేరు శ్రీకారం చుట్టచ్చు.. అందుకే సమాజంలో కచ్చితంగా మార్పు వస్తుంది.. ఇందుకు మా తల్లిపాల బ్యాంకే ప్రత్యక్ష ఉదాహర! అంటూ తన మాటలతోనూ స్ఫూర్తి నింపుతున్నారు. అంతే కాదు.. వివిధ మారథాన్లలో పాల్గొంటూ. రొమ్ము క్యాన్సర్, ఇతర సామాజిక అంశాలకు సంబంధించి అందరిలో అవగాహన పెంచుతున్నారీ సూపర్ మామ్. □

# పరీక్షల్లో ఎలా రాయాలంటే..

**పరీక్షకు సిద్ధపడటానికిఎంతో కష్టపడాలి. అలాగే సమాధానాలు రాసేటప్పుడు చేతిరాత రాసేతీరు కూడా బాగుండాలి. అలా ఉండేందుకు నిపుణుల సలహాలు, సూచనలేంటో చూద్దాం.**

◆ పరీక్షాహాలులో ఇచ్చే సమాధాన పత్రంలో సాధారణంగా 14 నుంచి 18 వరుసలు రాయొచ్చు. అయితే ఒక్కొక్క లైన్ ఆరు నుంచి ఏడు పదాలుండేలా చూసుకోవాలి. ఇంతకన్నా ఎక్కువ పదాలు రాస్తే చేతిరాత ఇరికించినట్లుగా కనిపిస్తుంది. అలాగే రాసే వేగంలో ఎక్కడైనా తప్పు చొరబడితే పదేపదే కొట్టేయకుండా, ఆ పదాన్ని ఒక్క అడ్డగీతతో కొట్టేయాలి. అలాగే తిరిగి పక్క నుంచి రాయడం కొనసాగిస్తే చాలు, ఎక్కువ తప్పులూ రాకుండా జాగ్రత్త పడాలి. సమాధానం చివర ఫుల్ స్టాప్ ఉందో లేదో చెక్ చేసుకోవాలి.

◆ పెన్ను కూడా మీ లక్ష్యంలో భాగమే. మీ చేతిరాతకు ఏ రకమైన పెన్ను వేగంగా రాయడానికి సాయంగా ఉంటుందో ముందుగానే కొంత ప్రాక్టీస్ గుర్తించి మరీ ఎంపిక చేసుకోవాలి. అలాగే వేళ్ల మధ్య పెన్ను పట్టుకునే గ్రిప్ సరిగ్గా ఉండాలి.

◆ రాసేటప్పుడు వేళ్ల మధ్య పెన్ను గట్టిగా ఒత్తి పట్టుకోకూడదు. మనం చూపించే ఒత్తిడి దానిపై కాగితంపైన కూడా పడుతుంది. దీంతో వేగంగా రాయడం వీలుకాదు. అలాకాకుండా చేతిలో పెన్ను తేలికగా ఉంటేనే, వేగంగా సమాధానాలు పూర్తిచేయొచ్చు..

◆ వాక్యాలు, వాటిలోని పదాలు గజిబిజిగా లేకుండా స్పష్టంగా ఉండాలి. కరెక్షన్ చేసేవారికి అవి అర్థమవ్వాలి. ప్రతి లక్షణానికి ప్రాముఖ్యతనిస్తూ, పదాల మధ్య ఒక అక్షరమంత నిడివిని పాటించాలి. అలాగని అక్షరాలు అందంగా, సృజనాత్మకంగా రాయాలనే ఆలోచనపై మాత్రమే ఏ జాగ్రత్త ఉండకూడదు. సమాధానాలు రాసేటప్పుడు సమయం వృథా అవుతుంది.

◆ ఎన్ని మార్కుల ప్రశ్నకు సమాధానం ఏమేరకు రాయాలో తెలుసుకుని అంతే రాయాలి. అవసరానికి మించి రాయడంవల్ల సమయం సరిపోకపోవచ్చు.

◆ ఎంత బాగా ప్రాక్టీస్ చేసినా చేతిరాత అందంగా అనిపించకపోతే ఆ పేజీని ఓసారి పరిశీలించాలి. వాక్యాల్లో ఏయే అక్షరాలు అన్నింటికన్నా తేడాగా కనిపిస్తున్నాయో, ఏది వంకరగా అనిపిస్తోందో స్పష్టంగా గుర్తించాలి. ఆయా అక్షరాలను విడిగా సాధన చేసి తిరిగి " వాక్యంలో కలిపి రాస్తే చాలు. అందమైన చేతిరాత మీ సొంతం. రాత్రింబవళ్లు కష్టపడి చదివినవన్నీ గుర్తుండాలంటే ఒకసారి రాసి చూసుకోవాలి. దీనికి శాస్త్రీయ ఆధారాలూ ఉన్నాయి. ఇలా రాయడంవల్ల చదివినవి గుర్తుకొస్తున్నాయా లేదా తెలుసుకోవచ్చు. అక్షరదోషాలుంటే సరిచేసుకోవచ్చు. దేనికి ఎంత సమయం వెచ్చిస్తున్నామో కూడా తెలుస్తుంది. □



# మనజ్ఞాపకాలు శాశ్వతంగా..

చిన్నప్పుడు **వేసుకున్న** చుక్కల గౌను, ఇష్టంగా దాచుకున్న బార్బీ బొమ్మ, ఎప్పుడూ వెంట ఉంచుకునే కిట్టీ బ్యాగు... ఇలా కొన్ని విషయాలు మన జ్ఞాపకాల్లో శాశ్వతంగా ఉంటాయి. ఇప్పటికి అవి మన దగ్గర ఉంటే, ఎలా ఉంటుందో ఆలోచించారా? లేదంటే ఓసారి ప్రయత్నించి చూడండి ఎందుకంటే వాటిని ఎంచుకోవడానికి దుస్తులు, నగలు, యాక్సెసరీలను తీసుకోవడమే తాజా ట్రెండ్ దీన్నే కిడల్టింగ్ ఫ్యాషన్ అంటోంది. బాధ్యతలు ఎన్ని ఉన్నా ఆడవారు ఆనందంగా మార్చు కోవడానికీ ప్రయత్నిస్తోంది. అంటే కాంతిమంతమైన రంగులు, కార్టూన్ థీమ్ దుస్తులు, కలర్‌ఫుల్ హెయిర్ క్లిప్పు, స్నీకర్లు, బోల్డ్ రంగులు, బొమ్మల బ్యాగులు... వంటివెన్నో ఇందులో ఉంటాయి. ప్రతి వ్యక్తిలోనూ అంతర్గతంగా ఉండే పసిపిల్లల మనస్తత్వాన్ని బయటకు తీసుకురావడమే దీని ఉద్దేశం. ఇది ఒత్తిడిని నియంత్రిస్తుంది అని నిపుణులు చెబుతున్నారు. □



# 'పోమోడోరో' టెక్నిక్ ..

ఆ అమ్మాయి ఇంట్లో ఆఫీసులో ఎక్కడైనా సరే మొదలు పెట్టిన పనిని మధ్యలో అపదు. తీరా పూర్తయ్యేసరికి తీవ్ర అలసట కు గురవుతుంది. అలా కాకుండా పని విభజన పాటిస్తే సులువుగా పూర్తిచేయొచ్చు. ఉత్సాహంగానూ ఉండొచ్చు. ఇందు కోసం 'పోమోడోలో టెక్నిక్ ' పాటించమంటున్నారు. నిపుణులు 1980లో ఫ్రాన్సిస్కో సిరిల్లో అనే విద్యార్థి పరీక్షల్లో ఈ పోమోడోరో టెక్నిక్‌ను కని పెట్టాడట. చదవడానికి షెడ్యూల్ సిద్ధం చేయడంలో వివిధ ప్రయోగాలు చేసినప్పుడు టొమాటో ఆకారపు వంటగది డైమర్‌ని ఉపయోగించాడట. చేసే పని విరామాలతో ప్రయోగాలు చేస్తూ నిమిషాల్లో ఈ హామోదర్ సూత్రాన్ని డిజైన్ చేశాడు. సాధారణంగా విరామం లేకుండా చేసే పనిలో ఉత్పాదకత తగ్గుతుంది. కానీ ఈ సూత్రాన్ని పాటిస్తే తక్కువ సమయంలో ఎక్కువ పని నాణ్యంగా పూర్తిచేయొచ్చని కనిపెట్టాడతను. అంతేకాదు. శక్తిని కోల్పోరని తెలుసుకున్నాడు. ఆఫీసులో టార్గెట్ పూర్తిచేయాలనే లక్ష్యం ఉంటుంది. దాన్ని ప్రారంభించండి 25 నిమిషాలకు టైము సెట్ చేసుకుని రెండేసి నిమిషాల విరామం తీసుకోవాలి ఇలా నాలుగు పోమోటోరోల తర్వాత 15-30 నిమిషాలు బ్రేక్ తీసుకోవాలి అయితే ఈ సమయం లో సోషల్ మీడియా సహా మరే ఇతర విషయాల వైపు దృష్టి సారిస్తుంది. కంప్యూటర్ పై పని చేసేట ప్పుడైతే అక్కడి నుంచి లేచి నాలుగు అడుగులు వేయడం మంచిది. అలాగే వేడి ఛాయ్ లేదా కాఫీ తాగి రావడంతో తిరిగి పని మొదలు పెడితే చాలు, బర్న్ వుట్ సమస్య అయ్యే రాదు. రోజు సెలవులో ఇంటి పనంతా ఒకేసారి పూర్తి చేయడానికి సిద్ధపడినప్పుడు ఈ సూత్రాన్ని పాటించాలి. 25 నిమిషాలకు ట్రైమర్‌ను పెట్టుకొని రెండేసి నిమిషాలు బ్రేక్ తీసుకుంటూ నాలుగు సోమోటోరోల తర్వాత అరగంట సేపు పని ఆపేయాలి. తోటలోకి నడవడం నుంచి పాటలు వివరాలు, బాల్కనీలో కాఫీ తాగడం చేయాలి. ఆపై తిరిగి పని మొదలు పెడితే ఉత్సాహంగా అనుకున్నది పూర్తిచేయొచ్చు. అలసటా ఉండదు. ఈ చిట్కా బాగుంది కదూ! □



# 'ఓం నమశ్శివాయ'

**మాఘమాసం చతుర్థశినాడు తేజో** లింగ రూపంలో శివుడు ఆవిర్భవించిన రోజు మహాశివరాత్రి. శివరాత్రినాడు శివుడికి అభిషేకాలు , మారేడు దళాలు సమర్పిస్తే శివ కటాక్షం లభిస్తుందని చెబుతారు . శివార్చన, ఉపవాసం జాగారం శివరాత్రినాడుచేయాల్సిన ముఖ్యమైన మూడు విధులు . శివునికి రుద్రాక్షరాలు , అభిషేకం అంటే చాలా ఇష్టం . అభిషేక ప్రియుడైన శివుడుతుమ్మిపూలు , జిల్లేడు పూలతోపాటు బిల్వ దళాలను కూడా ఇష్టపడతాడు . అంతేకా కుండా చతుర్థశి తిథి ఆయనకు అత్యంత ప్రీతికరమైనది. శివరాత్రి రోజు శివునికి అభిషేకం , పగలు ఉపవాసం , రాత్రి జాగారం చేసి భక్తితో శివుడ్ని కొలిచిన వారికి అనంతమైన పుణ్యఫలాలు , సకల శుభాలు కలుగుతాయని మన పురాణాలు చెబు తున్నాయి. పూజా సమయంలో లింగాష్టకాన్ని పఠిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయంటారు . 'శివ' అనే పదాన్ని స్మరించగానే పాపాలన్నీ నశించి, మోక్షం సిద్ధిస్తుందంటారు . ఈరోజు త్రినేత్రుని దివ్య రూపం కోటికాంతులై ప్రజ్వరిల్లుతుంది. శివుని సిగలో వెలిగే చంద్రుని వారం సోమవారం కాబట్టి సోమవారం ఉపవాసానికి విశేష ఫలితం దక్కుతుంది. మహాశివుడు , పరమేశ్వరుడు , నీలకంఠుడు, గంగాధరుడు , పార్వతీవల్లభవుడు, త్రినేత్రుడు ,సర్వేశ్వరుడు ఇలా శివయ్యకు అనేక పేర్లు . నమ్మి కొలవా లేగా నీ దేవతలు ,రాక్షసులు అన్న భేదం లేకుండా అందరినీ సమానంగా చూసే భోళాశంకరుడు . అయితే మన మనసులో అహంకారాన్ని పెట్టుకుని ఆడంబరాలతో ఎన్ని పూజలు చేసినా ఫలితం దక్కదు .అహంభావాన్ని వదలి, అహంకారాన్ని వీడి భక్తితో పూజిస్తే శివుని కరుణా కటాక్షం తప్పక లభిస్తుంది. నిర్మలమైన మనసుతో, భక్తి శ్రద్ధశ్రద్ధలతో శివతత్వాన్ని అర్థం చేసుకుంటే మనలో మానవత్వం పరిమళిస్తుంది. 'ఓం నమశ్శివాయ' అనే పంచాక్షరీ మంత్రం మరింత విశేషదాయకమని అంటారు . ఈ మంత్రం గురించి శివుడే స్వయంగా చెప్పాడని చెబుతారు . ఈ మంత్రం పలికిన వారికి ఎంత ఫలం కలుగు తుందో, విన్న వా రికి కూడా అంతే ఫలితం కలుగుతుందని, తెలిసీతెలియక చేసిన పాపాలు , దోషాలు తొలగిపోయి సుఖాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం . విభూధిని ధరిస్తే అనంత ఐశ్వర్యం కలుగుతుందని, రుద్రాక్షరాలను స్పర్శిస్తే, శివుని అనుగ్రహం లభిస్తుందని భక్తుల విశ్వాసం . శివుడిని, శివతత్వాన్ని అర్థంచేసుకోవడం చాలా కష్టం . అయితే ఆయన అను గ్రహంగ్ర హం పొం దడం మాత్రం చాలా సులభవం . భక్తితో చెంబుడు నీళ్ళు తలపై పోస్తే తన్మయత్వం చెందే అభిషేక ప్రియుడు పరమేశ్వరుడు . తన భార్యకు తన శరీరంలో సగభాగం ఇచ్చి గౌరవించిన అర్థనారీశ్వరుడు ఆయన. మహాశిరాత్రి పర్వదినాన పార్వ తీపరమేశ్వరులకు కళ్యాణం జరిపించడం ఆచారం . ఈరోజు 'శంభోశంకర, హరహర మహదేవ', 'ఓం నమశ్శి వాయ' అనే మంత్రాలతో శివాలయాలు మారు మ్రోగుతాయి. భక్తుల హృదయాలు శివతత్వం తోనిండిపోతాయి. పరమేశ్వరుని శుభదినం మహాశివరాత్రి పర్వదినం . ఈ రోజున మది నిండా మహాదేవుడ్ని స్మరిస్తూశివాను గ్రహాగ్రనికి పాత్రులవుదాం .



ఆధ్యాత్మికం

**- కాయల నాగేంద్ర,**

# ఇన్‌ఫ్లుయెన్స్ అవుతున్నారా ?

**ఈమధ్య సోషల్ మీడియా** ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం అందరిమీదా ఉం టోంది. కానీ వ్యాయామం విషయంలో శాస్త్రీయత లేని వారి సలహాల్ని పాటిస్తే ముప్పు అంటున్నారు నిపుణులు. మానసిక శారీరక ఆరోగ్యానికి '75 హార్డ్' అంటూ కొన్నాళ్లుగా ఛాలెంజ్ ఒకటి వైరల్ అవుతోంది. 75 రోజులకు సంబంధించిన వ్యాయామం నియమం ఇది. దీన్లో 75 రోజుల పాటు రెండుసార్లు 45 నిమిషాల చొప్పున వ్యాయామం చేయడం ప్రధానం. ఇలా చేస్తే అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడమేనంటారు వైద్యులు. అస్సలు వ్యాయామం అలవాటు లేనివాళ్లు శరీరాన్ని ఈ స్థాయిలో కష్టపెడితే గాయాలవుతాయని హెచ్చరిస్తున్నారు. కొద్ది మోతాదుల్లో పెంచుకుంటూ శరీర మార్పుల్ని గమనించుకుంటూ వ్యాయామ సమయం పెంచుకుంటే మేలనేది నిపుణుల సూచన .కొందరు ఏదైనా ఒక భాగంలో కొవ్వు కరిగించడానికి, ఆ భాగంమీద వ్యాయామాలతో అతిగా ఒత్తిడి పెడతారు. వాటికంటే శరీరం మొత్తంమీద ప్రభావంపడే వ్యాయామాల తోనే ఆరోగ్యానికి మేలంటున్నారు. ఆహారంలోనూ ఒకే రకం ఎక్కువగా తినడం కాకుండా భిన్నమైన పదార్థాలకు చోటివ్వాలి. □



# వంకాయ పచ్చడి

కొందరు వంట విసుగైన పని అనుకుంటారు కానీ కొందరికి చాలా ఇష్టం. చేసినా మాటాళ్ళు తెగ మెచ్చుకుంటారు. బహుళ ఇష్టంగా మనసు పెట్టి చేయడమే అందుకు కారణమేమో! వంటల్లో వంకాయ పులుసు పచ్చడిని మీతో పంచుకుంటాను ఇదేలా చేయాలంటే ముందుగా తడిగి పెట్టాలి. ఆరేడు ఎండు మిరపకాయలు, చెంచా ఆవాలు, రెండు చెంచాల మినప్పప్పులను వేయించాలి వంకాయలను పొయ్యి మీద అటూ ఇటూ తిప్పుతూ కాల్చాలి. చల్లారనిచ్చి, పొట్టు తీసేసి, లోపలి గుజ్జును మెత్తగా మెదపాలి. అందులో కాస్త బెల్లం పొడిసుబందికి ఆవులు, మినప్పప్పు, ఎండు మిరపకాయలకు చింతపండు, ఉప్పు కలిపి నూరి. వంకాయ గుజ్జులో కలపాలి. ఇది మిర్చి పట్టవచ్చు. కానీ రోట్లో చేస్తేనే మరింత రుచి తర్వాత పోపు దినుసులు, కరివేపాకు, ఇంగువలతో తాలింపు వేయాలి. ఘుమఘుమలాడే కమ్మటి వంకాయ పులుసు పచ్చడి సిద్ధం రుచినీ ఆరోగ్యాన్నీ అందించే ఈ పచ్చడి ఎప్పుడైనా చేసుకోవచ్చు. అయితే భోగి, సప్తమి, ఏకాదశి, షష్టి వంటి తిథుల్లో కొందరు తరిగిన కూరగాయలు తినరు. అటువంటి సందర్భాలలో ఇది సులువైన వంటకం. □



### మీకు తెలుసుకుందాం..

మగవారితో **పోలిస్తే** ఆడవాళ్లు డిప్రెషన్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ఇల్లు, ఆఫీసు, బంధం.. ఎక్కడైనా ప్రతికూలతలు ఎదురైతే అందుకు తామే కారనమని నిందించుకుంటారట. ఆ తీరు వాళ్లని దీర్ఘకాలంలో డిప్రెషన్ పట్టిస్తుందంటుందో అధ్యయనం. □



## రచనలకు ఆహ్వానం

మార్చినెల అనగానే '**అంతర్జాతీయ మహిళా దినోత్సవం**' అని మనకందరికీ తెలిసిందే. మహిళలు అన్నిరంగాల్లో శరవేగంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, శాస్త్ర, సాంకేతిక, సైన్యం తదితర రంగాల్లో స్త్రీలు సాధిస్తున్న విజయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై రచనలు రాసి మాకు పంపండి. సొంతంగా రాసిన రచనలుగా ఉండాలి, కాపీ కొట్టినవిగా ఉండకూడదు.

ఆసక్తిగల వారు వెంటనే పంపగలరు.

మా చిరునామా: 'చెలి', వార్త, ఎడిటర్, 396, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ. ఈ మెయిల్ :cheli@vaartha.com

